



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 17 జనవరి 2026 పేజీలు 8


# అందరి చూపు రిజర్వేషన్ల వైపు




- ఉత్కంఠ రేపుతున్న మున్సిపల్ ఎన్నికలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేడు తేలనున్న రిజర్వేషన్లు
- ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఆశావహులు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 16) : తెలంగాణలో మరోసారి ఎన్నికల నగరా మోగనుంది. మున్సిపల్ ఎన్నికలకు సర్కార్ కసరత్తు చేస్తోంది. దీంతో అన్ని రాజకీయ పార్టీలు మున్సిపల్ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించాయి. తుది ఓటరు జాబితా విడుదల కావడంతో చైర్మన్లు ఎవరు? కౌన్సిలర్ సీటు ఎవరికనే విషయంపై ఆసక్తి నెలకొంది. ఈ వార్డు ఏ సమాజికి వర్గానికి రిజర్వేషన్ అవుతుందోనన్ని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రిజర్వేషన్ ఖరారుపై తమ రాజకీయ భవితవ్యం అధారపడి ఉందని భావిస్తున్నారు. పార్టీల గుర్తులతో జతరిగే ఎన్నికలు కావడంతో ఉమ్మడి జిల్లాలో పట్టు నిలుపుకునేందుకు కార్యచరణ మొదలు పెట్టారు. భలమైన అభ్యర్థులను

మిగతా 2లో

# అంబరాన్నంటిన... సంక్రాంతి సంబురాలు

- కనువిందు చేసిన రంగవల్లులు
- వేడుకలా జరుపుకున్న సంక్రాంతి
- పతుంగుల విన్యాసాలతో కేరింతలు



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 16) : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబురాలు అంబరానంటాయి. వివిధ ప్రంతాల్లో ప్రజలు తమ బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆట పాటలతో సందడి చేశారు. మూడు రోజుల ముచ్చటైన పండగలో మొదటి రోజు బోగ భాగ్యాల భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ పండగలను వైభవంగా జరుపుకున్నారు. భోగి పర్వతినాన ఊరువాడ తెల్లవారుజామునే సందడి

మిగతా 2లో

# ఎన్నికల వేళ శంకుస్థాపనల గాలం



- ఓట్ల వేటలో ఒకే రోడ్డుకు నాలుగుసార్లు శంకుస్థాపన
- దశాబ్దాలు గడుస్తున్నా... ప్రారంభం కాని పనులు
- శిలాఫలకాలు వేయడానికి నాయకులు అంకితం
- నిధుల కేటాయింపు పేపర్‌కు పరిమితం
- ఆ రోడ్డుకు ఇప్పుడైనా మోక్షం కలిగేనా.?
- గ్రామం నుంచి మున్సిపాలిటీ లో చేరిన ముర్తుజగూడ గ్రామస్తుల కామెంట్స్

మొయినాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 16) : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందడి ప్రారంభం కావడతో మున్సిపాలిటీ పరిధిలోని వార్డులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే శుక్రవారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపనలు చేశారు. మొదటగా ఎన్కేపల్లి వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులకు కోటి 17 లక్షల 90 వేలు, మొయినాబాద్-మూర్తుజగూడ లింకు రోడ్డుకు కోటి 19 లక్షల 6 వేలు, సురంగల్‌లో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు రూ. 85 లక్షల 20 వేల నిధులు మొయినాబాద్‌లో కోటి 90 లక్షల 20 వేల నిధులు, పెద్దమలారం వార్డులో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు కోటి 92 లక్షల 60 వేలు, అపోజిగూడ వార్డుకు రూ. 95 లక్షల నిధులతో సీసీ రోడ్డు, బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మిగతా 2లో

# నేడు మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్లు




- రాజకీయ పార్టీల సమక్షంలో రిజర్వేషన్లు ఖారారు చేయనున్న కలెక్టర్లు
- వికారాబాద్ జిల్లాలో 4 మున్సిపాలిటీలు, 100 వార్డులు
- మేడ్చల్ జిల్లాలో 3 మున్సిపాలిటీలు, 68 వార్డులు
- మున్సిపాలిటీల్లో మొదలైన సందడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి 16)ః అతి త్వరలోనే మున్సిపాలిటీ ఎన్నికల నగారా మోగనుంది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇది వర కే మున్సిపాలిటీల్లోని ఓటర్ల తుది జాబితాలను ప్రకటించారు. నేడు రాజకీయ పార్టీల సమక్షంలో మున్సిపాలిటీల్లోని వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖారారు చేయనున్నారు. నేడు ఉదయం వికారాబాద్ జిల్లా,మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో రాజకీయ పార్టీల సమక్షంలో రిజర్వేషన్లు ఖారారు చేయనున్నట్లు ప్రకటించారు. వికారాబాద్ జిల్లాలో 4 మున్సిపాలిటీలు ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలో తాండూరు,వికారాబాద్,పరిగి,

మిగతా 2లో

# రహదారి భద్రతే ప్రాణ భద్రత

- 'అరైవ్ అలైవ్'తో చైతన్యం
- ఆర్డీవో రాజేష్ కుమార్ స్టేట్‌మెంట్
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల తగ్గింపు సాధ్యం
- యువతే మార్పునకు మార్గం
- రోడ్డుపై బాధ్యతాయుత ప్రవర్తన అవసరం
- హెల్మెట్, సీట్‌బెల్ట్, వేగ నియంత్రణతోనే సురక్షిత ప్రయాణం




కీసర, మేజర్ న్యూస్ (జనవరి 16) ః రహదారి భద్రతను ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రాజేష్ కుమార్ అన్నారు. రహదారి ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయిలు ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్‌ను శుక్రవారం కీసర తహశీల్దార్ ప్రజావాణి సమావేశ మందిరంలో,అలాగే జిహెచ్ఎంసీ సర్కిల్ కీసర ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన

మిగతా 2లో

# అందరిచూపు రిజర్వేషన్ల వైపు

**మొదటిపేజీ తరువాయి...**

రంగంలో దింపేలా పావులు కదుపుతున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 13 మున్సిపాలిటీలకు సంబంధించి నేడు రిజర్వేషన్లను ఖరారు కానున్నాయి. ఏఏ స్థానాలు..ఏయే వర్గాలకు కేటాయిస్తారనే దానిపై తుది స్పష్టత వచ్చే అవకాశముంది. వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టరేట్‌లో నేడు మహిళారిజర్వేషన్లపై లాటరీ తీయనున్నారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కానున్నారు. రిజర్వేషన్ల ఖరారులో ప్రభుత్వం కొన్ని ఖచ్చితమైన మార్గదర్శకాలను అనసరిస్తోంది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీల మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కేటాయిస్తుండగా బీసీ రిజర్వేషన్ మాత్రం బీసీ డిక్లరేషన్ కమిషన్ ఆదేశాల మేరకు కేటాయించారు. అదే విధంగా 2019 మున్సిపల్ చట్టం ప్రకారం జనరల్ మహిళా రిజర్వేషన్లను కేటాయించనున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 13 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో రంగారెడ్డి జిల్లాలో 6, వికారాబాద్ జిల్లాలో 4, మేడ్చల్ జిల్లాలో మూడు మున్సిపాలిటీలున్నాయి. రంగారెడ్డి జిల్లాలో 126 వార్డులు ఉండగా అందులో ఆమనగల్లులో 15, చేవెళ్లలో 18, ఇబ్రహీంపట్నంలో 24, మొయినాబాద్‌లో 26, షాద్‌నగర్‌లో 28, శంకర్‌పల్లిలో 15 వార్డులు ఉన్నాయి. అలాగే వికారాబాద్ జిల్లాలో 100 వార్డులు ఉన్నాయి. వాటిలో వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 34వార్డులు, తాండూరులో 36,కొడంగల్‌లో 12, పరిగిలో 18 వార్డులు ఉన్నాయి. అలాగే మేడ్చల్ జిల్లా పరిధిలో 74 వార్డులు ఉన్నాయి. వాటిలో ఎల్లంపేట మున్సిపాలిటీలో 24, శామీర్‌పేట్ మండలం అలియాబాద్‌లో 26, మూడు చింతల పల్లిలో 24 వార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో నేడు ఆయా జిల్లాల కలెక్టర్ల సమక్షంలో లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

# ఎన్నికల వేళ శంకుస్థాపనల గాలం

**మొదటిపేజీ తరువాయి...**

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలతో పాటు మున్సిపాలిటీలు, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ప్రతి గ్రామంలో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీల పనులు పూర్తి చేసేందుకు సరిపడా నిధులు మంజూరు చేసిందని తెలిపారు.

**ఒకే రోడ్డుకు మూడు సార్లు శంకుస్థాపన**

ఎప్పుడు ఎన్నికలు వస్తే... అప్పుడు ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, వాటి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు పాలకులకు గుర్తుకొస్తున్నాయి. ఇది శరా మామూలే. కానీ ఈ జాబితాలో మళ్లీ మళ్లీ స్థానం దక్కించుకుంటున్న ముర్తుజగూడ – మొయినాబాద్ లింక్‌రోడ్డు కథ కొంత భిన్నంగా అనిపిస్తుందంటున్నారు ఆ వార్డు ప్రజలు. మొయినాబాద్ మండల కేంద్రంగా ఉన్నప్పుడు మండల కేంద్రానికి చేరుకునేందుకు దాదాపు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు దుస్థితి చెప్పాల్సిన అవసరం లేదు. దశాబ్దాల కాలంగా ప్రజలు, ఆ గ్రామ ప్రజా ప్రతినిధుల వినతులు చూసిన నాయకులు అంతే స్థాయిలో



శంకుస్థాపనలు చేస్తున్నారు. కానీ ఏరోజు ఆ రోడ్డు పనులు మాత్రం ముందుకు వెల్లడం లేదు. అయితే ఇప్పుడు కూడా అదే పరిస్థితి మళ్లీ రిపీట్ కావడంతో గ్రామస్తులు కొంత ఆశ్చర్యం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ఈ రోడ్డు కోసం మొట్ట మొదట రూ.12 లక్షలు మంజూరు చేసినా పనులు ముందుకు సాగలేవు. ఆ తరువాత కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేవెళ్ల ఇంచార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ నాయకుడు రూ. 60 లక్షలు మంజూరు చేసినట్లు ఆ గ్రామానికి చెందిన ఓ నాయకుడు తెలిపారు. ఆ తరువాత చేవెళ్ల ఎంపీగా ఎన్నికైన రంజిత్‌రెడ్డి సైతం మరోసారి నిధులు



మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అయినా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఇప్పుడు మళ్లీ అదేరోడ్డుకు మరోసారి కోటి 19 లక్షల 6 వేలు మంజూరు చేశానని శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడాన్ని చూసి స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ మొత్తంలో కొసమెరుపేంటంటే... మూడుసార్లు చేసిన శంకుస్థాపనల్లో రెండుసార్లు ఎమ్మెల్యేగా కాలె యాదయ్యనే ఉండడం కొసమెరుపు. చూడాలి మరి ఈసారైనా... ఈ రోడ్డు ఓట్లు రాలుస్తుందా... పని పూర్తి చేసుకుంటుందా.? అని ముర్తుజగూడ వాసులు వాపోతున్నారు.

## రహదారి భద్రతే ప్రాణ భద్రత

**మొదటిపేజీ తరువాయి...**

ఆర్డీఓ ఎస్. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే అనేక ప్రమాదాలను ముందే నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్య ప్రమాణాలను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. నిర్ణీత వేగ పరిమితులను తప్పకుండా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు.అలాగే డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని, పాదచారులు జీబ్రా క్రాసింగ్ ద్వారా మాత్రమే రోడ్డును దాటాలని తెలిపారు. వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు, లైట్లు, సూచికలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఈ క్యాంపెయిన్‌లో సుమారు వంద మంది యువత పాల్గొని రోడ్ సేఫ్టీపై అవగాహన పొందారు. యువతే భవిష్యత్ అని, వారు రహదారి భద్రతలో ఆదర్శంగా నిలిస్తే సమాజంలో సానుకూల మార్పు వేగంగా వస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కీసర రెవెన్యూ డివిజనల్ ఏవో రాంమోహన్, కీసర తహశీల్దార్ యాదగిరి రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ అశ్విన్, ఎస్సై హరి ప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, పోలీస్ మరియు రెవెన్యూ సిబ్బందితో పాటు వెంకటేశం (ఏఎంసీ), కృష్ణ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రవళిక, రామ్ రెడ్డి తదితరులు పాల్గొని రహదారి భద్రతకు సంబంధించిన నియమాలు, జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.'అరైవ్ అలైవ్' క్యాంపెయిన్ ద్వారా ప్రమాద రహిత ప్రయాణాన్ని సాధించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరాలన్నదే ప్రధాన సందేశమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## అంబరాన్నంటిన... సంక్రాంతి సంబురాలు

**మొదటిపేజీ తరువాయి...**



నెలకొంది. ఏడాదంతా సుఖశాంతులతో ఉండాలని, నవ ధాన్యాలు, సిరిసంపదలు కలగాలని కోరుకుంటూ, భోగి మంటలు వేశారు. కొత్త కాలానికి స్వాగతం పలుకుతూ, భోగి మంటల చుట్టూ చిన్నా పెద్ద కేరింతలు కొట్టారు. భోగిని వేడుకలా జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలుచేశారు. తెల్లవారకముందే చలి మంటలు వేసి సంప్రదాయ దుస్తుల్లో బంధువులతో, ఇరుగుపొరుగు వారితో కలిసి ఉత్సాహంగా భోగి వేడుకలు జరుపుకున్నారు. ఇంటి ముంగిట కలాపి చల్లి ముత్యాల ముగ్గులు వేశారు. రంగు రంగుల రంగవల్లికలు కనువిందుచేశాయి. బాలికలు, మహిళలు నేలపై ఇంటి ముంగిట్లో గొబ్బెమ్మలను అలంకరించి అందమైన రంగులతో సంక్రాంతికి స్వాగతం పలుకుతూ ఆనందాన్ని పంచుకుంటూ సంబురాలతో కాలనీలు సందడిగా మారాయి. సాంప్రదాయబద్ధంగా ఆవుపేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను ముగ్గులో పెట్టి పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించారు. రేగుపండ్లు, నవధాన్యాలను పెట్టారు. తీపి వంటలు చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి ముందు పాలు పొంగించారు. పరిసరాలు తళుక్కుమనిపించారు. పిల్లలు, పెద్దలు ఆశాశంలో పతంగుల విహంగ విన్యాసాలతో బిజీగా కనిపించారు. గాలిపటాలతో చిన్నారులు సందడి చేశారు. గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, కొత్త అల్లుళ్లకు స్వాగతం, నోరూరించే పిండి వంటలు గుమగుమలాడాయి.

## మృతురాలి కుటుంబానికి ఎస్‌కెఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**మర్పల్లి,మేజర్‌న్యూస్(జనవరి 16)ః** మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన కర్నె అంబయ్య భార్య నాగమణి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందింది. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నాగమణి అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపగా స్థానిక మాజీ సర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మనిలా సురేశ్ కుమార్ యాదవ్‌తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి సురేశ్, మల్లా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సంజీవ్ యాదవ్, ప్రవీణ్ గౌడ్, సామెల్, శివయ్య, భాగయ్య, గౌరయ్య, సంజీవ్, నర్సింహులు, కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమతుల మాటున అక్రమ నిర్మాణాలు

- అటూవైపు కన్నెత్తి చూడని అధికారులు
- అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు





**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 16):** అనుమతికి విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన అధికారుల్లో చలనం కరువైంది. అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తాం'..ఇది బల్దియా టౌన్‌ప్లానింగ్ అధికారులు చెప్పే మాట..కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. ప్రమాదకరంగా నిర్మాణాలు జరుగుతున్నా.. బాధ్యతగా వ్యవహరించడం లేదు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధి అక్షర స్కూల్ కు సమీపంలోని సర్వేనెంబర్ 840 లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇందులో దాదాపు ఐదుకు పైగా భవనాలు పొందిన అనుమతికి విరుద్ధంగా అదనపు అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు. సమీపంలోని వినాయక నగర్ కాలనీలో సైతం భారీ అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. వీటిపై అధికారులు కనీస చర్యలు తీసుకోలేదని, ముడుపుల కోసమే అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## స్వచ్ఛతే బాధ్యత

### ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

### అధికారులతో సమావేశంలో కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 16) ః** రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రచార సంచార వాహనం శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుంది. వికేంద్రీకృత వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా రూపొందించిన ఈ వాహనాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా సంచార వాహనంలో అమర్చిన ప్లాస్టిక్ బాటిళ్ల కుదింపు యంత్రం, సానిటరీ ప్యాడ్స్ ఇన్సినిరేటర్, బయో కవర్స్ కంపోస్టింగ్ యూనిట్‌ల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. వ్యర్థాలను వేరు చేసి నిర్వహిస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు వనరులుగా మార్చుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.వాహన ప్రత్యేకతలను స్వీట్కో బృందం జిల్లా అధికారులకు, కలెక్టరేట్ సిబ్బందికి వివరించి అవగాహన కల్పించింది. అనంతరం ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా ఈ సంచార వాహనం ప్రతిరోజూ సుమారు 40 కిలోమీటర్లు ప్రయాణిస్తూ గ్రామాలు, పట్టణాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తూ ప్రజల్లో శుభ్రతపై చైతన్యం కల్పించనుంది. స్వచ్ఛత ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందరూ సహకరించాలని కలెక్టర్ మను చౌదరి పిలుపునిచ్చారు.

# బడంగ్‌పేట సర్కిల్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

## రంగోలీలు, మొక్కలు, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 16) : జీహెచ్‌ఎంసీ హైదరాబాద్ జోనల్ శంషాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు బడంగ్ పేట్ సర్కిల్-16 డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు నేతృత్వంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అన్ని డివిజన్లలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా ప్రధాన రహదారులు, జివిపి ప్రాంతాలను రంగురంగుల రంగోలీలతో అలంకరించి, ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమం నిర్వహించామని అధికారులు తెలిపారు. డివిజన్‌ల వారీగా కార్యక్రమాల వివరాలు 57వ డివిజన్, నాదర్‌గుల్ శివాజీ చౌక్ నుంచి గవర్నమెంట్ స్కూల్ వరకు జివిపి ప్రాంతాల్లో రంగోలీలు వేసి, మొక్కలు నాటి పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

58వ డివిజన్ ప్రశాంతి హిల్స్‌లో...

హుడా కాలనీ నుంచి రైతు బజార్ వరకు వివిధ ప్రాంతాల్లో రంగోలీలతో ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 59వ డివిజన్, జిల్లెలగూడలో కల్లు కాంపౌండ్ ప్రాంతంలో ప్రత్యేకంగా రంగోలీలు వేయించి శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. 60వ డివిజన్ మీర్‌పేట్లో భారత్ పెట్రోల్ పంప్, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ జివిపి ప్రాంతాల్లో రంగోలీలతో పాటు ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టారు. 61వ డివిజన్ ? బడంగ్‌పేట్ లో రాఘవేంద్ర కాలనీ నుంచి కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సాయి ప్రభు హోమ్స్ కాలనీ, పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ ప్రాంతాల వరకు జివిపి వద్ద రంగోలీలు వేసి మొక్కలు నాటారు. 62వ డివిజన్ ? బాలాపూర్ లో అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక నుంచి మెగా డ్రీమ్ సిటీ కమాన్, సాయి నగర్ వరకు జివిపి ప్రాంతాల్లో రంగోలీలతో ప్రజలకు దర్శనమిచ్చారు.

శానిటేషన్ సిబ్బందికి సూచనలు...

ఈ సందర్భంగా డి సీ కమిషనర్ శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని, ప్రజల సహకారంతోనే శుభ్రమైన నగరం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరీష్, ఎస్ డబ్ల్యూ గంగాప్రసాద్, సర్కిల్ మేనేజర్ జి. శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వి. యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ ఎం.నరసింహ, ఇంజనీర్ రాము, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు

- సీఎం రేవంత్‌రెడ్డి సూచనతో ఏర్పాట్లు ముమ్మరం
- ఎంఎంసీ మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 16) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దిమడుగు వీర హనుమాన్ మందిరం సమీపంలో శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ భారీ విగ్రహం ఏర్పాటు చేసి, ప్రత్యేక మందిరం నిర్మించాలని సూచించడంతో శుక్రవారం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. సీఎం పిలుపు మేరకు దేవరకొండ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ బాలు నాయక్, అచ్చంపేట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులు సంఘటితంగా స్థల పరిశీలనకు హాజరయ్యారు. సంత సేవలాల్ మహారాజ్ ఆశయాలకు గౌరవం బంజారా సమాజానికి ఆధ్యాత్మిక ప్రేరణగా నిలిచిన సంత సేవలాల్ మహారాజ్ ఆశయాలు, సందేశాలు భావి తరాలకు చేరేలా విగ్రహం?మందిరం నిర్మాణం చేపట్టడం చారిత్రక నిర్ణయమని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ మందిరం సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక పరిరక్షణకు కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మీర్ పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ పాల్గొనడం విశేషం.. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, ఏఐబీఎస్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ప్రత్యేకంగా పాల్గొనడం విశేషంగా నిలిచిందినీ అన్నారు. బంజా రా సమాజానికి సీఎం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన స్థల పరిశీలన అనంతరం విగ్రహం, మందిరం నిర్మాణానికి సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్లు నాయకులు వెల్లడించారు.

# మళ్లీ రావాలి కారు, సారు... సర్కారు

- కసులాబాద్‌లో ఆసక్తి రేకెత్తించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు
- జై కేసీఆర్... జై అంజన్న అంటూ మహిళల రంగవల్లులు
- బీఆర్ఎస్ పార్టీ వీరాభిమాని, యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

చౌదరిగూడెం, మేజర్ న్యూస్ (జనవరి 16) : మకర సంక్రాంతి సందర్భంగా తన ఇంటి ముందు చూసేవారంతా నివ్వెర పోయేవిధంగా ముగ్గులు వేయించాడు బీఆర్ఎస్ పార్టీ వీరాభిమాని, యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్. ఈ ముగ్గులో మొదటగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రెండవ స్థానంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఫోటోలను వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. తన ఇంట్లోని మహిళలతో కారు, సారు, సర్కారు... మళ్లీ రావాలంటూ రంగులద్దించి... జై కేసీఆర్, జై అంజన్న అనే నినాదాలను చేర్చి తన అభిమానాన్ని చాటుకున్నారు.

# PUBLIC NOTICE

1. We Mayadevi W/o Kishandas Rizwani and Ashok S/o Kishandas Rizwani both are resident at Shukala Colony, Vazirabad, Nanded and We have acquired the property bearing survey no.299 Adm. 17 Acre 10 Gunte and land survey no.300 Adm. 13 Acre 1 R situated at Puppala guda village, Gandipet Mandal, Rangareddy District, Telangana by way of succession from their predecessor Kishandas Rizwani who is a Husband of Mayadevi Rizwani and father Ashok Rizwani along with his brothers and sisters.

2. That, we are residing at Nanded and we are doing the business at Nanded therefore we were unable to personally supervise and manage the above described property therefore we have appointed M/s. Lakshmi Builders and co, through its Managing partner Shri Poosa PallavKumar S/o NandaKumar, having its office at 1-7-510/E/3, Gemini Colony, Ramnagar, Musheerbad Hyderabad-500020 Telangana and Mahek W/o Ashok Rizawani R/o Vazirabad, Nanded of our lawful general power of attorney holder authorizing above persons to do, perform and execute the all such acts, deeds and things as may be necessary or accidental in respect of above described property as we were having faith one above two persons.

3. That, we have executed the General power of attorney bearing no. 2649 dated 25/8/2025 in favour of M/s. Lakshme Builders and co, through its Managing partner Shri Poosa PallavKumar S/o Nanda Kumar, having its office at 1-7-510/E/3, Gemini Colony, Ramnagar, Musheerbad, Hyderabad-500020 Telangana and Mahek W/o. Ashok Rizawani R/o Vazirabad, Nanded in respect of above property and general power of attorney is registered in the Sub registrar office Nanded.

4. That, as per the terms and conditions in the deed of General of power of attorney above persons have not full filled their obligations and not performed the act & they have also not perform the terms and conditions in the general power of attorney mentioned in Para no. A to M therefore we are not having faith on above persons therefore we realize that above persons are not in position to do perform & execute the all act, deeds, things and develop the above property as agreed by above two persons at the time of execution of General power of attorney. Therefore we are not intending to continue the general power of attorney bearing no.2649 dated 25/8/2025 in respect of property bearing survey no.299 Adm.17 Acre 10 Gunte and land survey no.300 Adm. 13 Acre 1 R situated at Puppalaguda village, Gandipet Mandal, Ranga reddy District, Telangana and we have revoked and cancelled the general power of attorney bearing no.2649 dated 25/8/2025 on 22/12/2025 and not to do the any act, transaction, deeds, things etc. on the basis of register power of attorney bearing no. 2649 dated 25/8/2025 as per the terms and conditions mentioned in the General power of attorney.

5. That, we have also canceled and revoke the power of attorney on 22/112/2025 and issued legal notice to the M/s. Lakshme Builders and co, through its Managing partner Shri Poosa Pallav Kumar S/o. Nanda Kumar, having its office at 1-7-510/E/3, Gemini Colony, Ramnagar, Musheerbad Hyderabad-500020 Telangana and Mahek W/o. Ashok Rizawani R/o. Vazirabad, Nanded on 22/12/2025 through Advocate and inform the revocation and cancellation of general power of attorney no. 2649 dated 25/8/2025 which is registered in the sub register office, Nanded. Therefore above two persons have no authority to perform the act on the basis of above general property in respect of above property therfore we were informing to public at large through public notice that not to do any act and perform and execute the all such acts, deeds, and things in respect of property bearing survey no. 299 Adm.17 Acre 10 Gunte and land survey no. 300 Adm. 13 Acre 1 R situated at Puppala- guda village, Gandipet Mandal Rangareddy District Telan-gana with M/s. Lakshme Builders and co, through its Managing partner Shri Poosa Pallav Kumar S/o. Nanda Kumar, having its office at 1-7-510/E/3, Gemi- ni Colony, Ramnagar, Musheerbad Hyderabad-500020 Telangana and Mahek W/o Ashok Rizawani R/o Vazirabad, Nanded. If above two persons have execute deeds and done act and to do things and perform the contract on the basis of general power of attorney then we will not be responsible to illegal act done by the above two persons and you all be held responsible for the cost and consequences thereof. Hence this public notice.

**Yours faithfully**

1. Ashok S/o. Kishandas Rizwani
2. Mayadevi W/o. Kishandas Rizwani

both resident of Shukala Colony,

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 16):** మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని ఎంఐఎం పార్టీ వికారాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డుల్లో ఎంఐఎం తరపున అభ్యర్థులను బరిలో ఉంచి పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నీ వర్గాల ప్రజల మద్దతుతో వార్డుల్లో అభ్యర్థులను బరిలో ఉంచి ఎంఐఎం సత్తా చాటుతామన్నారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్‌హుసేన్, షేక్ రుమాన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజహర్, ఎండీ.ముర్తజా హుసేన్, ఎండీ.ఆమేర్ హుసేన్, ఎండీ.షానవాజ్ హుసేన్, ఎండీ.రెహాన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

## ఆనంద్‌పై ధ్వజమెత్తిన కాంగ్రెస్ నాయకులు



**మర్పల్లి మేజర్‌న్యూస్ (జనవరి16 )** రాష్ట్రంలో అత్యున్నత హోదాలో ఉండి ఓ న్యాయాధీ శుడి ఓదాలో కొనసాగుతున్నా స్పీకర్ పై వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ అనుచితవ్యాక్యలు చేయడం విడ్డూరమనీ మర్పల్లి కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. మర్పల్లి మండల కేంధ్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్పల్లి సర్పంచ్ మదుగు రామేశ్వర్,పెద్దాపూర్ గోపాల్,కొంట్‌ట్‌పల్లి రఫి,సుభాష్‌యాదవ్,ఎం క1ష్ణారెడ్డిలుమాట్లాడుతూ స్పీకర్ జీ.ప్రసాద్‌కుమార్ తెలంగాణా రాష్ట్రంలో ఓ అత్యున్నత హోదాలో కొనసాగుతూ రాష్ట్రంలో ఓ న్యాయా దీశునిగా నియేజకవర్గపు అభివృద్ది కొరకు ఆహర్ని శలు కృషి చేస్తుంటే అది ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే మెతకు ఆనంద్‌అనుచిత వాక్యలు చే యడం విడ్డూరంగా ఉందనీ వారు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా కేధ్రం అంటేనే తెలియని ఆనంద్ పేరాగా ఎవ్వరో దయాదాక్షన్యంతో పదవులు పొందిన ఆనంద్‌కు కార్యకర్తల మనోభావాలు ఏమి తెలుసనీ ఈ రోజు తెలసి తెలియనీ అవగహానతో స్పీకర్ పై అనుచితలు మాను కోవాలనీ ఇప్పుడు కాదు ఇక ముందుకూడా స్పీకర్ పై లేని పోని మాటలు మాట్లాడుతే నియేజక వర్గంలో తరు గనివ్వమనీ వారు మండి పడ్డారు. జిల్లాలో సర్పంచ్‌లు అత్యధికంగా కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పై ఆనంధ్‌కు మతిస్థిమితం కోల్పోయాడనీ దానివలలనే ఇష్టముస్నట్లు మాట్లాడుతున్నాడనీ వారు ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్‌లు పరుశురాం,భాగ్యఅశోక్,మెదలగు సర్పంచ్‌లు నాయకులు పార్టీ అధ్యక్షులు టి.సురే శ్‌యాదవ్,మార్కెట్ వైస్ చైర్మన్‌జి మల్లేశ్ యాదవ్,సలీం,దివాకర్,ఉప్పరి నాగెశ్,తదితరులు పాలోగన్నారు.

## మాజీ ఎమ్మెల్సీని కలిసిన లాల్ సింగ్ తండా సర్పంచ్ శ్రీనివాస్ నాయక్.....



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 16):** కుల్కచర్ల మండలం లాల్ సింగ్ తండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ శుక్రవారం నగరంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల్లో గ్రామ పంచాయతీల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. అనంతరం రాములు నాయక్ మాట్లాడుతూ గిరిజన గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సర్పంచ్ వెంట వికారాబాద్ జిల్లా గిరిజన విద్యార్థి సంఘం కార్యవర్గ సభ్యుడు అంబర్ సింగ్ పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- క్రీడాకారులంతా గెలుపోటములను సమానంగా స్వీకరించాలి
- జుంటుపల్లి సర్పంచ్ శ్రీవాణి రమేష్ గౌడ్
- గ్రామంలో ఉత్సాహంగా క్రికెట్ పోటీలు







**యాలాల, మేజర్ న్యూస్(జనవరి 16):** క్రికెట్ పోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జుంటుపల్లి సర్పంచ్ శ్రీవాణి రమేష్ గౌడ్ అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని జుంటుపల్లి గ్రామంలో యువతకు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....గ్రామ యువతలో స్నేహభావం, ఐక్యత పెంపొందించడంలో క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. స్థానిక క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ పోటీల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. మ్యాచ్‌ల సమయంలో క్రీడాస్ఫూర్తి, ఎరస్పర గౌరవం స్పష్టంగా కనిపించిందని నిర్వాహకులు తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ యువత ప్రదర్శించిన క్రీడా నైపుణ్యం ప్రశంసనీయం అని అన్నారు. క్రికెట్ వంటి క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని, యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచుతాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని గ్రామస్థులు కోరారు. పోటీల ముగింపులో విజేతలైన జట్లకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్ సురేష్,కోచ్ వడ్ల రాములు అంజిలప్ప,నిరటి ఆశప్ప రామచందర్ రవి కుమార్,రాములు యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం..

- అల్లాపూర్ సర్పంచ్ శివి బాలునాయక్
- క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 16):** క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అల్లాపూర్ సర్పంచ్ శివి బాలునాయక్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామపంచాయతీలోని చేన్నలగడ్డ తండా మరియు చాకల్ పల్లి తండా యువతకు క్రికెట్ కిట్టు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు దేశవాళీ క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్, స్థానిక నాయకులు కే. రెడ్యా, గోపాల్, డాక్య రమేష్, చందర్, శంకర్, హనుమంతు, నర్సయ్య, తుల్జా తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించండి...

- ఎమ్మెల్యే టీఆర్ఆర్‌ను కోరిన గట్టుపల్లి సర్పంచ్ పద్మ రాజు
- కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి
- ఎమ్మెల్యే టీఆర్ఆర్ స్పష్టం



**పూడూర్, మేజర్ న్యూస్,(జనవరి 16):** గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరినట్లు గట్టుపల్లి సర్పంచ్ పద్మారాజు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన మా గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక వనరులు అందించాలని అన్నారు. గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్ మేజర్ న్యూస్ (జనవరి 16):** మాజీ కార్మిక శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గమంతటా సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ఆధ్వర్యంలో ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని బర్మాజిగూడ గ్రామంలో యుక్త క్రికెట్ మైదానంలో ప్రారంభించారు. శుక్రవారం మైదానంలో ఎమ్మెల్యే టాస్ వేసి మొదటి మ్యాచ్ను ప్రారంభించారు అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకొని కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, గుండ్ల పోచంపల్లి మాజీ చైర్మన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజా మల్లారెడ్డి, పిఎసి చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి,యూనిస్ పాషా, చిన్నోళ్ల భాస్కర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్‌లో అకాల మరణం

- బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ, ఆర్థిక సహాయం



**శామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 16):** లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన చలం బాలేశ్ శుక్రవారం అకాల మరణం చెందారు. ఈ సమాచారం అందుకున్న మూడుచింతలపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ జాం రవి, బాలేశ్ మృతదేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అంతక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.5,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే భవిష్యత్తులో ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాలేశ్ అకాల మరణం పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ సానుభూతిని తెలియజేశారు.

## అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్యే కుమారుడి మృతి



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 16):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నందారం వెంకటయ్య కుమారుడు, స్థానిక శ్రీ ఎ ం హా ల క ీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త నందారం శ్రీనివాస్ మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరా బాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ తండ్రి నందారం శ్రీనివాస్ మృతి పట్ల డీసీసీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 16):** కుల్కచర్ల మండలంలోని ఆయా గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో వాడవాడలా ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా గాలిపటాలను ఎగురవేసి సందడి చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి రకరకాల పిండి వంటలతో విందు భోజనాలు చేశారు. ఆయా గ్రామాలలో క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.





## బిసి రిజర్వేషన్‌లపై ఎల్లంపేట్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు

**మేడ్చల్ మేజర్ న్యూస్ (జనవరి 16):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరా బాదరగా మున్సిపల్ ఎన్నికలు జరపాలని చూస్తుండడంతో ఎల్లంపేట్ మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ల విషయమై బిసి లకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అధిక శాతం బీసీ జనాభా ఉంది, కానీ రిజర్వేషన్ల విషయంలో మాత్రం ప్రతి ఎన్నికల్లో బీసీలకు అన్యాయమే జరుగుతుందని ఈ ఎన్నికల్లో అది సహించేది లేదని బీజేపీ మున్సిపల్ నాయకుల ఆధ్వర్యంలో కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. మున్సిపాలిటీలో ఎస్ టి లకు జనాభా ప్రాతిపదికన (5) అయిదు మరియు ఎస్ సి లకు జనాభా ప్రాతిపదికన (4) నాలుగు వార్డులు కేటాయించి బిసి లకు మాత్రం డెడికేటెడ్ కమిషన్ ప్రాతిపదికన కేవలం మూడు (3) వార్డులు కేటాయించడంతో బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ లోనే మొత్తం జనాభా లో అత్యధిక శాతం ఉన్నటువంటి బిసి లకు ప్రాతినిత్యం లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటికైనా ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అధికారులు స్పందించి మరోసారి పరిశీలన చేసి బిసి లకు న్యాయం జరిగేలా చూడాలని లేనియెడల కోర్టు



ద్వారా న్యాయపరంగా తెచ్చుకునేలా ప్రయత్నం చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలకు 36% ఇస్తానని చెప్పి ప్రస్తుత ఎన్నికల్లో కనీసం 20 శాతం కూడా ఇవ్వడం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జగన్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పోచయ్య ముదిరాజ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు కంచుగట మహేష్, దాది ప్రకాష్, కార్యదర్శి ఉషిగారి బాబు, రాజేష్, బాలకృష్ణ, సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు జిన్నారం కృష్ణ, రవిచంద్ర మాజీ సొసైటీ డైరెక్టర్ జీడిపల్లి భూపాల్, సీనియర్ నాయకులు చిర్మనీ రవిందర్ ముదిరాజ్, సత్యనారాయణ రవిబాబు, బాలకృష్ణ, అంజయ్య, నాగేష్ ముదిరాజ్, గిరిచారీ, చుంచు నాగేష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన క్షేత్రగిరి వెంకన్న

- ఆలయంవేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- ఘనంగా వార్షిక జాతర మహోత్సవాలు
- భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు : ధర్మకర్త

**శామిర్ పేట,మేజర్ న్యూస్ (జనవరి 16):** వార్షిక జాతర మహోత్సవాల నేపథ్యంలో మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గుట్టపై ఉన్న శ్రీశ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. జాతర మహోత్సవాలలో భాగంగా శుక్రవారం వేలాది మంది భక్తులు తండోపతండాలుగా ఆలయానికి చేరుకుని క్షేత్రగిరి వెంకన్న స్వామిని భక్తిశ్రద్ధలతోదర్శించుకున్నారు. జాతర మహోత్సవాల సందర్భంగా ఐదు రోజుల ముందుగానే పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ పండితులు శివశర్మ, గౌతమ్ శర్మలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ



కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని కలిగించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనువంశిక ధర్మకర్త బాక రాజు దివాకర్ రావు మాట్లాడుతూ, జాతరకు హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేశామని తెలిపారు. విద్యుత్, పోలీసు, వైద్య?ఆరోగ్య, ట్రాఫిక్ పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో మేడ్చల్ జిల్లా తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి వచ్చిన భక్తులకు విస్తృత స్థాయిలో సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. జాతర మహోత్సవాల సందర్భంగా మల్కాజ్గిరి లోక్‌సభ సభ్యుడు ఈటల రాజేందర్, స్థానిక శాసన సభ్యుడు మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తదితర ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మూడు చింతలపల్లి మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, మాజీ సర్పంచులు ఎద్దు నాగేష్ యాదవ్, కంఠం కృష్ణారెడ్డి, నాయకులు బండి జగన్నాథం, మహేందర్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిర్జాపూర్‌లో ముగిసిన పిపిఎల్ క్రికెట్ టోర్నీ

- ముఖ్యఅతిథిగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- విజేతలకు బహుమతులు అందజేత



చౌదరిగూడెం, మేజర్ న్యూస్ : (జనవరి16) : మండల పరిధిలోని పిర్జాపూర్‌లో జరిగిన పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ టోర్నీ విజేతకు బహుమతిగా తన స్వంత నిధులురూ.20 వేలు నవీన్‌రెడ్డి అందజేశారు. రెండవ బహుమతి సైతం అదే గ్రామానికి చెందిన క్రీడాకారులు సొంతం చేసుకున్నారు. మిగతా మొత్తం జాగృతి మైనార్టీ ప్రసిడెంట్ ఎం.డీ.ముస్తఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు మిదిగడ్డ బాబు రావు, మల్కపాహాడ్ సర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచ్ హారి నాయక్, ఉప సర్పంచ్ గుడిసె బాల్ రాజు, గ్రామ నాయకులు బోడంపాటి చెన్నయ్య, దశరథ, రమేశ్, మంగ్యానాయక్, రాజు, శేకర్, రాములు, వెంకటేశ్, శ్రీనివాసులు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్‌సిటికి జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలి

- తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అప్పటి యూపిఏ ప్రభుత్వాన్ని, విపక్ష బిజెపిని ఒప్పించిన కీలక భూమిక పోశించిన సూధిని
- విలువలతో కూడిన రాజకీయాలు నల్పి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు దక్కించుకున్న సూధిని ఈ ప్రాంత ప్రజల అదృష్టం
- రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్‌సిటికి జైపాల్‌రెడ్డి పేరును నామకరణం చేయాలని ముఖ్యమంత్రికి విన్నపించాం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16) : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన ఫ్యూచర్‌సిటికి విలువలతో కూడిన రాజకీయాలు సల్పి మాడ్గుల మండలంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి పేరును నామకరణం చేయాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి కోరారు. పలు పర్యాయాలు శాసనసభ్యులుగా, మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, చేవెల్ల పార్లమెంట్ సభ్యులుగా అపార రాజకీయ అనుభవం గడించిన ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అప్పటి యూపిఏ ప్రభుత్వంతో పాటు అప్పటి విపక్ష బిజెపిని ఒప్పించి స్వరాష్ట్ర సాధనలో సూధిని కీలకభూమిక పోశించినట్లు బికెఆర్ కొనియాడారు. ఈమేరకు దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి 84వ జయంతిని పురస్కరించుకొని హైద్రాబాద్ నెక్లెస్ రోడ్డులోని జైపాల్‌రెడ్డి స్ఫూర్తి స్థల్ వద్ద టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కలకొండ మాజీ సర్పంచ్



గౌర్రె రవీందర్‌రెడ్డి, మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, సూధిని అభిమానులు, నూతన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి ఫ్యూచర్‌సిటికి జైపాల్‌రెడ్డి పేరును నామకరణం చేయాలని విన్నపించడం జరిగిందని ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి వివరించారు.

## సంస్కృతి సాంప్రదాయాల ఐక్యతకు ముగ్గులు

### డీసీసీబీ మాజీ డైరెక్టర్ పొట్టి ఆనంద్



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 16) : సంక్రాంతి పండుగలో సంస్కృతి సాంప్రదాయలకు నిలయంగా తెలుగు ఆడపడుచులు వాకిళ్ల ముందు వేసే ముగ్గులు మహిళల్లోని నైపుణ్యానికి ఐక్యతకు నిదర్శనమని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పొట్టి ఆనంద్ అన్నారు. మండంలోని గపూర్‌నగర్ గ్రామంలో సంక్రాంతి పురస్కరించుకుని ముగ్గులు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని అత్యుత్తమ నైపుణ్యంగా ముగ్గులు వేసిన మహిళలకు మొదటి, ద్వితీయ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ...తెలుగు వారికి సంస్కృతి సంప్రదాయలకు సంక్రాంతి గొప్ప పండుగని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి సంబురాలు

- మూడురోజుల పాటు జరుపుకున్న సంక్రాంతికి స్వగ్రామాలకు చేరుకున్న మండల ప్రజలు
- భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగను పురస్కరించుకొని యువతకు క్రీడాపోటీలు, బహుమతుల అందజేత



సంక్రాంతి పండుగ సంబురాల్లో ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి సర్పంచ్ దంపతులు



నర్సాయపల్లిలో క్రీడాపోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్, ఎస్.ఐ , నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16) : మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలు, తాండాలలో సంక్రాంతి పండుగ సంబురాలను ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తొలిరోజు భోగి మంటలతో పాటు రెండో రోజు మకర సంక్రాంతి, మూడోరోజు కనుమ పండుగలను పురస్కరించుకొని విద్య, ఉద్యోగ, వ్యాపార నిమిత్తం వివిధ ప్రాంతాలలో నివాసాలు ఉంటున్న మండల ప్రజలు స్వగ్రామాలకు చేరుకోవడంతో పల్లెలు పండుగ వాతావరణంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు , ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు తమ మనుమరాలు వేదాన్సీ, మనవడితో కలిసి భోగి , మకర సంక్రాంతి జరుపుకున్నారు. అదేవిధంగా సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో యువతకు క్రికెట్, వాలీబాల్ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామంలో క్రీడాపోటీల విజేతలకు గ్రామ సర్పంచ్ కొత్త జ్యోతిపాండుగౌడ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులతో కలిసి ఎస్.ఐ నాగరాజుగౌడ్ బహుమతులు అందజేసి అభినందించారు. మూడు రోజుల పాటు మండల ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

### బీఆర్ఎస్ యువ నాయకులు మురళీకృష్ణ యాదవ్

కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 16) : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని బీఆర్ఎస్ యువ నాయకులు వై మురళీకృష్ణ యాదవ్ అన్నారు. కొందుర్గు మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామ పంచాయితీ శివారులోని సంజీవపురం శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలకు గురువారం హజరై, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు హిందూ ధర్మానికి ప్రతికగా నిలుస్తాయని, అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని నిత్యం పూజిస్తే, సకల సంతోషాలు కలుగుతాయని అన్నారు. దేవాలయం ఆవరణలో భక్తుల సౌకర్యం కోసం కొనేరును నిర్మాణం చేసేందుకు 50 వేల రూపాయల నగదును దేవాలయ కమిటి చైర్మెన్ రాఘవేందర్ గౌడ్‌కు మురళీకృష్ణ యాదవ్ అందజేశారు. బ్రహోత్సవాల అనంతరం కొనేరు నిర్మాణపు పనులను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో దేవాలయ కమిటి వైస్ చైర్మెన్ ఎల్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ లింగమయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



మాట్లాడుతున్న మురళీకృష్ణ యాదవ్

ఎ.శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, రామకృష్ణ, జంగయ్య, నర్సింలు, గోవింద్, లక్ష్మణ్ నాయక్, రాములు, వీరేశం, కలాం, భీమయ్య, మహేష్, రాజనర్సింహ్మారెడ్డి, వెంకటేష్, శ్రీను, రవి గౌడ్, ప్రవీణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పామెన వార్డులో నీటి సమస్య తీర్చిన గోపాల్‌రెడ్డి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జనవరి 16) : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెన వార్డులో నీటి సమస్య తలెత్తకుండా చూస్తానని పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డు వినాయకనగర్ కానీలో బోరు మోటర్ పోయిందని, నీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీ ప్రజలు మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి కొత్త బోరు మోటర్ బిగించి నీటి సమస్యను తీర్చారు. ఈసందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చిన తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, పామెన వార్డులో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. నీటి సమస్య తీర్చినందుకు కాలనీవాసులు గోపాల్‌రెడ్డిని అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బ్యాగరి సరళవిజయ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

● విద్యుత్ శాఖ అధికారి నాగరాజు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 16):** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని పుట్టపహాడ్ సబ్ స్టేషన్ లో 132కేవీ మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కుల్కచర్ల మండలంలోని కుల్కచర్ల, పుట్టపహాడ్, అంతారం, బండవెల్లికిచర్ల, ముజాహిద్పూర్ కాముని పల్లి, ఆయా అనుబంధ గ్రామాలలో విద్యుత్ నిలిపివేయునన్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# పోలేపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న సర్పంచ్ శివయ



**యాలాల,మేజర్ న్యూస్(జనవరి 16):** పోలేపల్లి ఎల్లమ్మను సర్పంచ్ శివయ్య యాలాల మండల్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు పేరి రాజేందర్‌రెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ వికారాబాద్ జిల్లా ప్రధాన మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బుగప్ప,వార్డ్ నెంబర్లు,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు స్మశాన వాటికలో నూతన బోరు ప్రారంభించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి,మేజర్ న్యూస్ (జనవరి 16):** పరిగి మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డు మున్నూరు కాపు స్మశాన వాటికలో నూతన బోరు పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. స్మశాన వాటికలో నీటి సదుపాయం కల్పించడం ద్వారా అంత్యక్రియల సమయంలో ప్రజలకు కలిగే ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. ప్రతి వర్గానికి సమాన న్యాయం, అవసరమైన సౌకర్యాలు అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్నూరు కాపు సంఘ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ..!

● బీ.ఎస్.పీలో చేరిన మేడ్చల్ జిల్లా టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వల్లమల్ల ప్రవీణ్





**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 16) :** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. జిల్లా టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా ఉన్న వల్లమల్ల ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో చేరారు. షాద్‌నగర్‌లో బీఎస్పీ అధినేత్రి మాయావతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన భారీ బహిరంగ సభలో వందలాది మంది అనుచరులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లి ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ ప్రవీణ్ కుమార్‌కు పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కీలక నేత భారీ సంఖ్యలో కార్యకర్తలతో బయటకు రావడం మేడ్చల్ జిల్లా రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో బడుగు, బలహీన వర్గాలకు సరైన గుర్తింపు, ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసినప్పటికీ, చివరకు కుల వివక్షతో తక్కువ చేసి చూడటం తీవ్రంగా బాధించిందన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడంతో మనస్తాపం చెంది పార్టీని వీడాల్సి వచ్చిందని తెలిపారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాయావతి ఆశయాలే తన రాజకీయ మార్గమని పేర్కొన్న ఆయన, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఎస్పీలో కొనసాగుతానని స్పష్టం చేశారు. బలహీన వర్గాలను నిజంగా ఆదరించే పార్టీ బీఎస్పీ మాత్రమేనన్న నమ్మకంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 16):** రోడ్డు భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కాంపెయిన్‌లో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఏసీపీ వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,... వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ పర్మిట్, పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... రోడ్డు భద్రత సాధించాలంటే పౌరుల ప్రవర్తనలో మార్పు, సమాజంలో అవగాహన అత్యంత కీలకమన్నారు. గత ఏడాది దేశవ్యాప్తంగా ఐదు లక్షలకుపైగా రోడ్డు ప్రమాదాలు జరగగా, అందులో సుమారు రెండు లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేస్తూ, రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ, హెల్మెట్ స్ట్రాప్ సరిగా బిగించుకోకపోవడం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి చిన్న నిర్లక్ష్యాలే కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ లేన్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, వేగ నియంత్రణ, సురక్షిత డ్రైవింగ్ వంటి సేఫ్టీ ప్రమాణాలను తెలుసుకుని ఇతరులకు తెలియజేయడం ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్కంపల్లిలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు...





**యాలాల,మేజర్ న్యూస్(జనవరి 16):** సంక్రాంతి సంబరాల సందర్భంగా కబడ్డీ ముగ్గుల పోటీ అక్కంపల్లి గ్రామంలో మహిళలు,యువతులు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలు,సహజ రంగులు, సాంప్రదాయ నమూనాలతో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీల ద్వారా సాంప్రదాయ కళకు ప్రోత్సాహం లభించడమే కాకుండా,పండుగ వాతావరణం మరింత ఉల్లాసంగా మారింది. గ్రామంలోని మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలలో సంప్రదాయంతో పాటు ఆధునిక శైలిలో ఆకట్టుకునే ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీలో పాల్గొనగా,ప్రథమ బహుమతిని దొండ్లపల్లి లక్ష్మి ద్వితీయ బహుమతి నవనీత తృతీయ బహుమతిని కావాలి మాళేశ్వరి గెలుచుకున్నారు. విజేతలకు ముఖ్య అతిథులుగా హాజరైన నూతన సర్పంచ్ ర్యాలపేట్ లక్ష్మి రాములు మహిళలందరికీ భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి గ్రామ సర్పంచ్ లక్ష్మిరాములు మహిళాలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మహిళలలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ నారాయణ, మల్లప్ప, నగేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరానికి శ్రమ, మనస్సుకు ఉల్లాసం కలిగిస్తాయి

**మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి**




గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న దేవేందర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 16) : క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా మనుషుల మధ్య ఐక్యత,స్నేహభావాలు ఏర్పడుతాయని మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని దెబ్బడ గూడలో క్రీడాపోటీలలో భాగంగా వయసుతో బేధం లేకుండా క్రీడల్లో పాల్గొన్నారు. పర్వదినాలలో క్రీడలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఆత్మస్థైర్యం, సంతోషం పెరుగుతాయని పేర్కొన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరిస్తూ నిజమైన క్రీడాస్ఫూర్తిని కొనసాగిం చాలని సూచించారు. కార్యక్రమంలో జిట్ట రాజేందర్‌రెడ్డి,కొంతం జంగారెడ్డి, ఎల్మటి అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేష్ గుప్త, డేరంగుల శ్రీరాములు,కళ్లెం సుధాకర్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, మనోహర్ గుప్త, చెన్నారెడ్డి, కళ్లెం దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

**భార త మాజీ వాలీబాల్ కెప్టెన్, అర్జున అవార్డు గ్రహిత రవికాంత్‌రెడ్డి**



క్రీడాకారులతో వాలీబాల్ మాజీ కెప్టెన్ రవికాంత్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 16) : క్రీడలపట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని క్రీడలతో పై స్థాయికి ఎదగాలని భార త మాజీ వాలీబాల్ కెప్టెన్, అర్జున అవార్డు గ్రహిత రవికాంత్‌రెడ్డి సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని రాచులూరులో సర్పంచ్ తిరుగమల్ల సుమ లత కృష్ణ ఆద్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలో రవికాంత్‌రెడ్డి పాల్గొని ఆటను తిలకించారు. గ్రామీణ ప్రాంతంలోని యువకులు నేటీ పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే నైపుణ్యంతో క్రీడలు కొనసాగించాలని అన్నారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్యంపై దృషి సారించాలని ఆయన సూచించారు.కబట్టీలో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి,ద్వితీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిక్కల కృష్ణ, పోతగాని రాఘవేందర్, తిక్కల మణికుమార్, వినోద్‌రెడ్డి, పకీర్ కృష్ణ,సురేందర్, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జనవరి 16) : చేవెళ్ల మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతిరూపంగా ఇంటిముందు రంగులతో ముగ్గులు వేశారు. యువకులు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి కేరింతలు, నృత్యాలు చేస్తూ గాలిపటాలు ఎగరవేసి ఆనంద పడ్డారు.

# రేగడిచిల్కమర్రిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



కొందుర్గు, మేజర్‌న్యూస్ (జనవరి 16) : మండల పరిధిలోని రేగడిచిల్కమర్రిలో బుధవారం ప్రారంభమైన సిపిఎల్ సీజన్4 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. టోర్నమెంట్‌లో మొత్తం నాలుటు జట్లు పాల్గొన్నాయి. శుక్రవారం ఫైనల్ మ్యాచ్‌లో రాకేష్ టీం, కృష్ణారెడ్డిటీంలు తలపడగా, రాకేష్ టీం గెలిచి, టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన రాకేష్ టీంకు 20 వేల నగదును సర్పంచ్ ఏనుబోతుల శ్వేతాశివాడ్డి అందజేయగా, ద్వితీయ స్థానంలో నిలిచిన కృష్ణారెడ్డి టీంకు 10 వేల నగదును ఉప సర్పంచ్ జమాల్‌పూర్ నరేందర్ జీ అందజేశారు. విజేతలకు నగదుతో పాటు షీల్డ్‌లను అందజేశారు. ప్రథమ బహుమతి 20 వేల నగదును, ద్వితీయ బహుమతి 10వేల నగదును విజేతలకు అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను టోర్నమెంట్ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎం కుమార్, బి మల్లారెడ్డి, ఎన్ కిరణ్‌కుమర్‌రెడ్డి, ఎం నందిని రాకేష్, పి స్వప్న రమేష్, బి లక్ష్మి రాములు, గ్రామస్థులు ఎం బుచ్చయ్య, ఎ బుగ్గ రాములు, ఎన్ బాలయ్య, బి హరీశ్వర్‌రెడ్డి, కె నరసింహ్మారెడ్డి, జి వెంకట్‌రెడ్డి, జి ప్రవీణ్, రవి, జి నవీన్, పి రాజు, ఎం రాకేష్, ఎన్ కృష్ణారెడ్డి, బి మహేందర్, బి రాములు, జి లక్ష్మయ్య, ఎ సత్యనారాయణరెడ్డి లు పాల్గొన్నారు.

సూధిని స్మారకార్థం...

## క్రీడాపోటీలు అభినంధణీయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16) : విలువలతో కూడిన రాజకీయాలు సల్పి జాతీయస్థాయిలో మాడ్గులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి స్మారకార్థం గత 5యేండ్లుగా యువతకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్న ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డిని మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్‌లు అభినందించారు. ఈ మేరకు సూధిని జయంతిని పురస్కరించుకొని మాడ్గుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యువతకు నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీల విజేతలకు శుక్రవారం మాడ్గుల మండల కేంద్రంలోని దివంగత సూధిని విగ్రహం వద్ద సర్పంచ్ ముదెంటి రజితదేవయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు బహుమతులు అందజేశారు. అంతకు ముందు కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సూధిని అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో క్రీడాపోటీలలో మొదటి బహుమతిగా గ్యాంగ్‌స్టార్ టీం షీల్డ్‌తో పాటు 5116 రూపాయల నగదుబహుమతి, కమైండర్స్ టీంకు షీల్డ్‌తో పాటు 3116 రూపాయల నగదు బహుమతిని మాడ్గుల ఉప సర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, రేవంత్ మిత్ర మండలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని అరవింద్‌గౌడ్, ముద్దం కృష్ణగౌడ్, శ్రీకాంత్, భూపాల్ రెడ్డి, ముత్యపు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలవర్ధన్, ప్రభాకర్ రెడ్డి, దినేష్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, విష్ణు, మహేష్, పురుషోత్తం,అన్నెపాక విజయ్, వినోద్, ఎమ్మె శ్రీనివాస్, జడల అంజయ్య,కృష్ణయ్య,లింగం, నర్సింహ్మా, సైదులు, దశరథం, కొండల్ రెడ్డి, దార రాములు, చిన్న రాములు, బోజరాజు,క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధిగా ఎన్నికైనా సహచర మిత్రునికి...

## ఘన సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 16) : బాల్యంలో ఒకేచోట చదుకుని జీవితంలో ఒక్కొక్కరు ఒకొక్కరంగంలో స్థిరపడ్డారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజాప్రతినిధిగా ఎన్నికైనా సహచర మిత్రునికి శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 2006-07 సంవత్సరం ఆకులమైలారం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి బాచ్‌కు చెందిన గడిగె మహేందర్ గౌడ్ వార్డు సభ్యులుగా గెలుపొందడంతో పదవ తరగతి మిత్రులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సహచర మిత్రులు పల్స హనుమంత్ గౌడ్, రావుల రాఘవేందర్, బొడ్డు జంగయ్య, ఉండెల మహేష్, రాసూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా రంగంలో 'సూర్య' ప్రస్థానం అభినందనీయం

**ఆరుట్ల సర్పంచ్ మానిపాటి శోభ కుమార్, ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్**



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 16) : ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సూర్య దినపత్రిక అందించే కథనాలు అభినందనీయమని సర్పంచ్ మానిపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందించిన మండల రిపోర్టర్‌తో సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ... పత్రికా రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా పాఠకులకు, ప్రజా సమస్యలపై అద్భుత కథనాలు అందిస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యాన్ని అభినందించారు. సూర్య దినపత్రిక ఇతర పత్రికల కన్నా భిన్నంగా వార్తా కథనాలు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సూర్య దినపత్రిక వారధిగా ఉంటూ, ఇటు అధికారులకు, ప్రజలకు మధ్య సమస్యలను ఏకరువు పెడుతూ వాటిని పరిష్కారంలో సహాయం చేస్తుందన్నారు. ప్రత్యేకంగా సూర్య దినపత్రిక పేదలు, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష, పాలకవర్గ సభ్యులు కొండిగారి శ్రావణ్, సాతిరి సత్యం, మానుపాటి బాను, గ్రామస్థులు మొర్రి ఐలయ్య, శంకరయ్య, మంద మోహన్, మంకు వినోద్, సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.